News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :150 | ఖమ్మం | మంగళవారం, జూలై 15, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



మూడడుగుల ఎత్తున్నాయన

# ముఖ్యమంత్రిని అడ్డుకుంటడా?

దేవాదుల నుంచి గోదావరి నీళ్లు తేలేదేం

**తుంగతుర్తి నీళ్లు తేవడమంటే గ్లాసులో సోడా పోసినట్టు కాదు**

నీ మండలానికి ఎమ్మార్వో ఆఫీసు తెచ్చుకోలేదు

జగదీశ్ రెడ్డి టార్గెట్‌గా సీఎం రేవంత్ విమర్శలు

పేదోడి ఆత్మగౌరవం కోసం సన్నబియ్యం ఇస్తున్నం

పదేండ్లలో ఇవ్వకున్నా మేం రేషన్ కార్డులిస్తున్నామన్న సీఎం




ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ముందు హెచ్చరికలు...

# ఆ తర్వాతే పెనాల్టీలు

**ఆర్టీజీఎస్ పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**డేటా లేక్, డేటా అనుసంధానంపై చర్చ**

**నేరాలు జరగకుండా చూడాలని సూచన**



నేరాలు జరిగాక కట్టడి చేయడమే కాదు.. జరగకుండా చూసుకోవాలి.. ప్రమాదాలు జరిగాక స్పందించడం కాదు.. ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ పనితీరుపై సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వాట్సాప్ గవర్నెన్స్, డేటా లేక్, డేటా అనుసంధానం వంటి అంశాలపై చర్చించారు. అనుమానితులను గుర్తించే ఫేషియల్ రికగ్నేషన్ వ్యవస్థ పని తీరు మీద అధికారులు డెమో ఇచ్చారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "నేరగాళ్ల భరతం పట్టేందుకు టెక్నాలజీని వినియోగించుకోవడం మంచిదే. అయితే నేరం జరిగిన తర్వాత వారిని ట్రేస్ చేసి.. ఆ తర్వాత వారికి శిక్షలు పడేలా చేయడంతో పాటు.. అసలు నేరాలు జరగకుండానే చూడాలి. ముందుగానే అనుమానితులను గుర్తించాలి. వారి కదలికలను ట్రేస్ చేయాలి. వారు ఏ తరహా నేరాలకు పాల్పడ్డారనే అంశాన్ని కూడా డేటా బేస్ లో పెట్టుకోవాలి. వారి కదలికలను గుర్తించి అలెర్ట్ అయితే చాలా వరకు నేరాలను కట్టడి చేయవచ్చు. రౌడీ షీటర్లు, క్రిమినల్స్ కు వారి వారి నేరాలను బట్టి డేటాలో కలర్ కోడింగ్ ఇవ్వాలి. అలాగే కొన్ని ప్రమాదాలను ముందుగా గుర్తించగలిగితే.. వాటిని ముందుగానే నివారించవచ్చు. ఈ మేరకు ఆర్టీజీఎస్ పని తీరు మెరుగుపడాలి" అని చంద్రబాబు చెప్పారు.

**హెచ్చరికలు ఫస్ట్... పెనాల్టీలు నెక్స్ట్**

"రాష్ట్రంలోని అన్ని సీసీ కెమెరాలను అనుసంధానం చేయాలి. ట్రాఫిక్ మేనేజ్మెంట్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ రద్దీ వంటిది జరగ్గకుండా చూసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి వెంటనే చలానాలు విధించకుండా.. సిగ్నల్ జంప్ చేస్తున్న వాహనాల ఫొటోలను ముందుగా వారికి పంపాలి. అలా రెండు మూడుసార్లు చూసి.. వారిలో మార్పు రాకుంటే అప్పుడు చలానాలు విధించాలి. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెద్ద పెద్ద చదువులు చదివిన వారు కూడా సైబర్ నేరాలకు బలి అవుతున్నారు. దర్యాప్తు సంస్థల అధికారులం అంటూ ఫేక్ కాల్స్ వస్తే భయపడిపోతున్నారు. అప్పులు చేసి మరీ కోట్లాది రూపాయలు ఇచ్చేస్తున్నారు. అలాగే ఓటీపీల ద్వారా జరిగే సైబర్ మోసాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన

వివరాలు 2లో..

# ఏపీ హైకోర్టుకు జస్టిస్ బట్టు దేవానంద్

**మద్రాస్ హైకోర్టు నుంచి బదిలీకి రాష్ట్రపతి ఆమోదముద్ర**

**కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్**



జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన మద్రాస్ హైకోర్టు నుంచి మళ్లీ ఏపీ హైకోర్టుకు వచ్చేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్.. జస్టిస్ దేవానంద్‌తో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా త్వరలో ప్రమాణం చేయించనున్నారు.

వివరాలు 2లో..

# రామోజీ ఫిల్మ్‌సిటీ ఓ యునీక్ స్టూడియో


- తెలంగాణలో ఉండటం గర్వకారణం
- భవిష్యత్తులో హాలీవుడ్ సినిమాల చిత్రీకరణలూ ఇక్కడే
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటన
- ఆర్ఎఫ్‌సీలో శ్రీమద్భాగవతం పార్ట్-1 చిత్రీకరణ ప్రారంభం



"రామోజీ ఫిల్మ్‌సిటీ దేశంలోనే ఒక యునీక్ స్టూడియో. చారిత్రక, సోషియో ఫాంటసీ సినిమాలను చిత్రీకరించాలంటే ఇది మాత్రమే అనువైన ప్రదేశం. ఇలాంటి ఫిల్మ్‌సిటీ తెలంగాణలో ఉందని చెప్పడానికి గర్విస్తున్నాను. భవిష్యత్తులో హాలీవుడ్ చిత్రాలు సైతం ఇక్కడే షూటింగ్ జరిగేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం పార్ట్-1 సినిమా చిత్రీకరణను సీఎం సోమవారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వివరాలు 2లో..

# గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు...



- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం
- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వివరాలు 2లో..

# హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్

- నియామకానికి రాష్ట్రపతి ఆమోదం
- త్రిపుర నుంచి బదిలీ చేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు


వివరాలు 2లో..



మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా..

# మాతంగి స్వర్ణలత భవిష్యవాణి

- కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారు
- పిల్లలను తల్లిదండ్రులు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు..
- రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని హెచ్చరిక



'కడుపున పుట్టిన పిల్లల ను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు.. కానీ, మిమ్మల్ని అందరినీ నేను కడుపులో పెట్టుకు ని కాచుకుంటున్నా' అం టూ మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

వివరాలు 2లో..

# ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ

- జాతీయ స్థాయిలో తెలుగు విద్యార్థుల సత్తా
- ఉండవల్లి నివాసంలో విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్
- రాష్ట్రానికి గర్వకారణంలా నిలిచారని అభినందనలు



:నీట్ యూజీ, జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అద్భుత ర్యాంకులు సాధించిన ఆంధ్రప్రదేశ్ విద్యార్థులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అభినందించారు. రాజమండ్రికి చెందిన డి.కార్తీక్ రామ్ నీట్ యూజీ పరీక్షలో ఓపెన్ కేటగిరీలో జాతీయ స్థాయిలో 19వ ర్యాంక్, ఏపీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో పాలకొల్లుకు చెందిన కోటిపల్లి యశ్వంత్ సాత్విక్ 113వ ర్యాంక్, రాజమండ్రికి చెందిన కంచుమర్తి ప్రణీత్ 311వ ర్యాంక్ సాధించారు.ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆధ్వర్యంలో ఉండవల్లిలోని తన నివాసంలో ఈ విద్యార్థులను కలిసిన మంత్రి నారా లోకేశ్, వారి ప్రతిభకు ముగ్ధులైనట్లు తెలిపారు. "తమ కృషి, పట్టుదలతో

వివరాలు 2లో..

# మూడడుగుల ఎత్తున్నాయన ముఖ్యమంత్రిని అడ్డుకుంటడా?

“ఆనాడు కొత్తకోడలు వచ్చినా, పక్క ఊరికి వెళ్లినా రేషన్‌కార్డుల్లో పేరు వచ్చేది కాదు. ఈ రోజు దాదాపు 26 లక్షల మందికి రేషన్‌కార్డుల్లో పేర్లు మార్చుకునే అవకాశమిచ్చాం. 5.61 కార్డులతోనే 17 లక్షల మందికి కొత్తకార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయంతోనే... తెలంగాణలో 3.10 కోట్ల మంది ప్రజలు సన్నబియ్యం తింటూ సంతోషంగా ఉన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస వాళ్లకు రేషన్‌కార్డులు ఇవ్వాలన్న ఆలోచనే రాలేదు. గ్రామాల్లో రేషన్‌షాపులే తెరవలేదు. పదేళ్ల తర్వాత ప్రతి పేదవాడు రేషన్‌దుకాణాల వద్ద లైన్‌లో నిల్చుని, సన్నబియ్యం తెచ్చుకుని... తింటుంటే మీ కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. ఇది మీకు భావ్యమా అని అడుగుతున్నా.

**రాష్ట్ర చరిత్రలో నల్గొండది ప్రత్యేక స్థానం**

ఇది నల్గొండ కాదు ఎర్రగొండ. బీఎన్‌రెడ్డి మొదలు ధర్మభిక్షం, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం వరకు ఎందరో యోధులు సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపించారు. మొట్టమొదటి లోక్‌సభ ఎన్నికల్లో నాటి ప్రధాని నెహ్రూ కంటే రావి నారాయణరెడ్డికి అత్యధిక మెజారిటీ ఇచ్చి ఇక్కడి రైతులు తమ పౌరుషాన్ని దేశానికి చాటిచెప్పారు. ఈ జిల్లాలోని తుంగతుర్తి గడ్డకు గొప్ప చరిత్ర ఉంది. ఈనాడు తెలంగాణ చరిత్ర ఎవరు లిఖించినా నల్గొండ గురించి ప్రస్తావించకుండా ఉండలేరు. అలాంటి ఈ గడ్డపై నుంచి పేదలకు కొత్త రేషన్‌కార్డులను అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం. అందుకే వేల మంది మా అక్కలు, ఆడబిడ్డలు మమ్మల్ని ఆశీర్వదించడానికి తరలివచ్చారు. మిత్రులారా... ఈ జిల్లాతో కాంగ్రెస్‌కు ఎంతో అనుబంధముంది. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు తొలి ప్రధాని నెహ్రూ నాగార్జునసాగర్ నిర్మించారు. ఆయన హయాంలో నిర్మించిన శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులే నేడు తెలంగాణ ప్రాంతంలోని బీళ్లు తడుపుతున్నాయి. ఈ ప్రాంతంలోని మూసీ ప్రాజెక్టూ కాంగ్రెస్ నిర్మించిందే.

తెలంగాణ పదేళ్లపాటు భారాస చేతుల్లోనే ఉంది. వెనకటికి ఒక బుద్ధిమంతుడు పందిరేస్తే కుక్కతోక తగిలి కూలిపోయిందన్న చందంగా... చంద్రశేఖర్‌రావు రూ.లక్ష కోట్ల ఖర్చుతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలేశ్వరమైంది. 60-70 ఏళ్ల కిందట మేం నిర్మించిన నాగార్జునసాగర్, మూసీ, శ్రీశైలం, శ్రీరాంసాగర్, జూరాల జలాశయాలు... కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు పథకాల పటిష్ఠతపై నాగార్జునసాగర్ కట్ట మీద చర్చిద్దామా? లేదంటే మీరు కట్టిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పోదామా...? అక్కడే మీకు ఏ శిక్షవేసినా పాపం లేదు.

**మీరెందుకు గోదావరి జలాలను తేలేదు?**

మూడు రోజులు అవకాశమిస్తే గోదావరి జలాలను తుంగతుర్తి నియోజకవర్గానికి తెస్తానంటూ పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఓ భారాస నాయకుడు పత్రికలో చేసిన ప్రకటన చూశా... మూడు రోజులు కాదు ప్రజలు పదేళ్లు మీకు అవకాశం ఇచ్చారు. దేవాదుల నుంచి తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తీసుకురాలేదని నేడు ప్రశ్నిస్తున్నా.

**రైతును రాజు చేయడమే ధ్యేయం**

మీరు పండించండి. మేం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నదాతలకు హామీ ఇచ్చాం. రైతుల వడ్లకు కనీస మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇవ్వడం ఒక్క ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం. రూ.21 వేల కోట్లతో 25,55,968 మంది రైతులను రుణ విముక్తుల్ని చేసిన ఘనత కాంగ్రెస్‌ది. ఇదే కాదు రైతుభరోసా కింద... మా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులతో కలిసి తొమ్మిది రోజుల్లోనే రూ.9వేల కోట్లను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశాం. వ్యవసాయం దండగకాదు.. పండగ అని గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చాం. రైతును రాజు చేసినప్పుడే ఇందిరమ్మ ఆత్మ శాంతిస్తుంది. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణ పండగ చేసుకుంటుంది.

**ఆడపడుచులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**

మా అక్కలు ఆలోచన చేయాలి. పదేళ్లలో ఎన్నడన్న మీరు ఎట్లున్నరని అడిగారా? ఇందిరమ్మ రాజ్యంలో స్వయం సహాయక సంఘాల్లోని 65 లక్షల మంది ఆడబిడ్డలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు జీరో వడ్డీతో రూ.21 వేల కోట్ల రుణాలు ఇప్పించాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశాం. ఈ 18 నెలల్లో రూ.6,500 కోట్లు ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణానికి ఖర్చు చేశాం. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేయడమే కాదు... బస్సులకు యాజమానులను చేయాలని ఆడబిడ్డలకు 600 బస్సులను కొనిచ్చి ఆర్టీసీకి కిరాయి పెట్టినం. విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు మీకు సోలార్ పవర్ ప్లాంట్లు ఇస్తున్నాం. పెట్రోలు బంకులు ఇస్తున్నాం. మిమ్మల్ని కోటీశ్వరులను చేసేందుకు కృషి చేస్తున్నాం.

**సభకు హాజరైన జనం**

**ఒక్కర్నీ వచ్చే ఎన్నికల్లో ఓడించండి**

“గతంలో ఆర్థిక పరిస్థితి సరిగా లేని సూర్యాపేట భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఇప్పుడు బెంజ్‌కార్లలో తిరుగుతున్నారు. అలాంటి ఆయన మమ్మల్ని పనులు చేయడం లేదంటరా? 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. తెలంగాణను మిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం. దేశంలోనే మొట్టమొదట ఎస్సీ వర్గీకరణ చేశాం. కులగణను చేసి దేశానికి ఆదర్శంగా నిలిచాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తున్నాం. నల్గొండ జిల్లాలో మిగిలిన ఆ ఒక్కరిని వచ్చే ఎన్నికల్లో ఓడించే బాధ్యత మీదే. స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మాది” అంటూ హామీ ఇచ్చారు. సభలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాంనాయక్, ప్రభుత్వ విప్‌లు బీర్ల అయిలయ్య, రాంచందర్‌నాయక్, ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం, బి.లక్ష్మారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జైవీర్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, మురళీనాయక్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రతి పేదవానికి సన్నబియ్యం అందాలన్నదే తమ లక్ష్యమని, అందుకోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు.

ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిపోయేలా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, ఉమ్మడి నల్గొండ ఇన్‌ఛార్జి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు.

**నిరుపేదల సుభిక్షమే మా లక్ష్యం**

ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలంతా సుభిక్షంగా ఉండాలనే ఆలోచనతో గతంలో హుజూర్‌నగర్ నుంచి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించాం. పేదల ఆకలి తీర్చే, వారికి గుర్తింపునిచ్చే గొప్ప ఆయుధమైన రేషన్ కార్డులను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో... నేడు తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి నుంచి ప్రక్రియను మొదలుపెట్టాం.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ముందు హెచ్చరికలు... ఆ తర్వాతే పెనాల్టీలు

అవసరం ఎంతైనా ఉంది.” అని సీఎం వివరించారు.

**ఆర్టీజీఎస్ డేటానే అన్నింటికీ మూలం**

“వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలతో పాటు... మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. అన్ని రకాల సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో తీసుకోవడమే కాకుండా.. ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని డౌన్ లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పించబోతున్నాం. టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నాం. అయితే ఇక్కడితో ఆగిపోకూడదు. టెక్నాలజీని ప్రజలకు చేరువ చేయడం ఎంత ముఖ్యమో.. వారికి అర్థమయ్యేలా చెప్పడం కూడా అంతే ముఖ్యం. వాటిని ఎలా ఉపయోగించాలో విడమరిచి చెప్పాలి. అవసరమైతే.. వాట్సాప్ గవర్నెన్స్ సేవలతో పాటు.. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వం అందించే ఇతర సేవలను ఎలా వినియోగించుకోవాలనే అంశాన్ని వివరిస్తూ చిన్న చిన్న వీడియోలు చేయాలి. వాట్సాప్ గవర్నెన్స్ సేవలు వినియోగించుకుంటున్న వారికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయా..? ఎదురైతే.. వాటి వివరాలు.. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల పైనా.. నిరంతరం పని చేస్తూనే ఉండాలి. వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలి. బ్లాక్ చైన్ టెక్నాలజీ ద్వారా అన్ని శాఖలకు చెందిన రికార్డులను డిజిటలైజ్ చేయాలి. ఏ శాఖకు ఆ శాఖ విడివిడిగా కాకుండా.. డిజిటలైజేషన్.. డేటా సేకరణ, డేటా అప్డేషన్ వంటి వాటి విషయాల్లో అన్ని శాఖలకు ఒకే రకమైన విధానం ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆర్టీజీఎస్ డేటానే అన్ని శాఖలకు ప్రామాణికంగా ఉండాలి. టెక్నాలజీ పరంగా జరుగుతున్న మార్పులను.. అమలు చేయాల్సిన అంశాలను ఆయా శాఖల్లో వివరించేందుకు ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించే విధంగా ఆలోచన చేయాలి” అని ముఖ్యమంత్రి చెప్పారు.

**డ్రోన్ సిటీ అభివృద్ధిపై దృష్టి**

“ఓర్వకల్లులో డ్రోన్ సిటీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. డ్రోన్ సిటీకి ప్రముఖ కంపెనీలు.. బహుళ జాతి సంస్థలు వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోండి. డ్రోన్ సిటీలో ప్రభుత్వం ఇచ్చే వసతులను.. డ్రోన్ సిటీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించండి. డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా డిఫెన్స్ కంపెనీలను ఒప్పించగలిగితే.. ఎక్కువ పెట్టుబుడులు వస్తాయి. అధికారులు ఆ దిశగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది” అని సీఎం వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్

- మొదటి పేజి తరువాయి

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్ నియమితులయ్యారు. మే 26న సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో సోమవారం కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 222(1)కింద ఉన్న అధికారాలను అనుసరించి భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్‌ను తెలంగాణకు బదిలీ చేయడానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇది వరకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఆలోక్ అరాధే ఈ ఏడాది జనవరి 21న బాంబే హైకోర్టుకు బదిలీ అయిన తర్వాత ఇప్పుడే పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తి నియామకం జరిగింది.

**న్యాయవాద కుటుంబం నుంచి..**

జస్టిస్ అపరేష్‌కుమార్ 1965 జులై 7న న్యాయవాద కుటుంబంలో జన్మించారు.

ఆయన ముత్తాత జస్టిస్ బీపీ సిన్హా సుప్రీంకోర్టు 6వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. తాత జస్టిస్ శంభూప్రసాద్‌సింగ్ పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. మేనమామలు జస్టిస్ బిశ్వేశ్వర్‌ప్రసాద్ సింగ్ 2001-07 మధ్య, జస్టిస్ శివకీర్తిసింగ్ 2013-16 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా సేవలందించారు.

జస్టిస్ అపరేష్‌కుమార్ దిల్లీ యూనివర్సిటీ నుంచి బీఏ ఆనర్స్, ఎల్‌ఎల్‌బీ డిగ్రీ తీసుకున్నారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని 2000 వరకు పట్నా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు.

2001 నుంచి ఝార?ండ్ హైకోర్టులో న్యాయవాద వృత్తి కొనసాగించారు.

2012 జనవరి 24న ఝార?ండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2014 జనవరి 16న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2022 డిసెంబరు 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు అక్కడే తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు.

2023 ఏప్రిల్ 17న పదోన్నతిపై త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. ఇప్పుడు తెలంగాణకు బదిలీపై రానున్నారు.

ప్రస్తుతం ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎంఎస్ రామచంద్రరావును త్రిపుర హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం చేసిన సిఫార్సులకూ రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు.

**జస్టిస్ సుజయ్‌పాల్ కలకత్తాకు..**

తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్‌ను కలకత్తా హైకోర్టు న్యాయమూర్తిగా, న్యాయమూర్తి జస్టిస్ తడకమళ్ల వినోద్‌కుమార్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జనవరిలో జస్టిస్ ఆలోక్ అరాధే బదిలీ తరువాత జస్టిస్ సుజయ్‌పాల్ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కొనసాగుతూ వస్తున్నారు.

**మరో 4 హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లు**

దిల్లీ: సుప్రీంకోర్టు కొలీజియం గత మే నెలలో చేసిన సిఫార్సుల మేరకు తెలంగాణతో పాటు మరో నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు సోమవారం ప్రధాన న్యాయమూర్తుల్ని నియమించారు.

జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన అదే హైకోర్టు తాత్కాలిక సీజేగా ఉన్నారు.

దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విభు బఖ్రూ కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

పట్నా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అశుతోష్ కుమార్‌ను గౌహతి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమించారు.

ప్రస్తుతం పట్నా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలీ అదే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు.

హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లోక్ సింగ్ చౌహాన్‌ను ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించారు.

రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ చేశారు.

మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ కె.ఆర్. శ్రీరామ్ రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు.

ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఆర్.రామచంద్రరావు త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు.

**ఏపీ హైకోర్టుకు జస్టిస్ బట్టు దేవానంద్ బదిలీ**

జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన మద్రాస్ హైకోర్టు నుంచి మళ్లీ ఏపీ హైకోర్టుకు వచ్చేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదముద్ర వేశారు. జస్టిస్ దేవానంద్ పదవీ కాలం 2028 ఏప్రిల్ 13 వరకు ఉంది.

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు...

:టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.

తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

## మిమ్మల్ని కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నా.. మాతంగి స్వర్ణలత భవిష్యవాణి

- మొదటి పేజి తరువాయి

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం రంగం, భవిష్యవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చికుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిపిస్తానని, పాడిపంటలతో సిరులు కురిపించే బాధ్యత తనదేనని మాతంగి నోట అమ్మవారు పలికారు. అయితే, రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో వారు అది అనుభవిస్తారు, తాను అడ్డురానని స్పష్టం చేశారు. ‘ఈసారి చాలా సంతోషంగా పూజలు చేశారు. ఏడాదికి ఒక్కసారి కాకుండా నిత్యం కొలిచే వారికే నా ఆశీస్సులు ఉంటాయి’ అని స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవంతో సంతృప్తి చెందావా.. అని అర్చకులు ఆమెను ప్రశ్నించారు. అందుకు మాతంగి స్వర్ణలత సమాధానం చెబుతూ.. ప్రజలంతా డప్పుచప్పుళ్లతో ఆనందోత్సాహాల నడుమ తనకు బోనాలు సమర్పించారని తెలిపారు. వచ్చిన ప్రతి బోనాన్ని తాను సంతోషంగా అందుకున్నానని పలికారు. కానీ, ఏటా ఉత్సవానికి ఏదో ఒక ఆటంకం కల్పిస్తున్నారని.. తనను ఎవరూ లెక్కచేయడం లేదని అమ్మవారు చెప్పారు. రాసుల కొద్దీ సంపదను తాను రప్పించుకుంటున్నా..

గోరంతైనా తనకు దక్కడంలేదని, సక్రమంగా పూజలు జరిపించాలి బాలకా అంటూ అమ్మవారు ఆగ్రహించారు. తాను కన్నెర్ర జేస్తే... రక్తం కక్కుకుని చస్తారంటూ హెచ్చరించారు. అమ్మవారి ప్రశ్నలకు ఆలయ ప్రధానార్చకుడు సమాధానమిస్తూ.. ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా తాము దగ్గరుండి పూజలు చేయిస్తున్నామని తెలిపారు. ఇక నుంచి ఎలాంటి లోటుపాట్లు, పొరపాట్లు జరగనివ్వబోమని అమ్మవారిని వేడుకున్నారు. దీంతో అమ్మవారు పూనిన మాతంగి స్వర్ణలత శాంతించారు.

## ఏపీ హైకోర్టుకు జస్టిస్ బట్టు దేవానంద్

- మొదటి పేజి తరువాయి

ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదమున్న విషయం తెలిసిందే. జస్టిస్ బట్టు దేవానంద్ రాకతో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరుతుంది. ఏపీ హైకోర్టులో ఆయన 4వ స్థానంలో కొనసాగుతారు. జస్టిస్ దేవానంద్ పదవీ కాలం 2028 ఏప్రిల్ 13 వరకు ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు బట్టు వెంకటరత్నం, మనోరంజితం దంపతులకు కృష్ణా జిల్లా గుడివాడలో 1966 ఏప్రిల్ 14న జస్టిస్ దేవానంద్ జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1989 జులై 6న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకున్నారు. విశాఖ జిల్లా కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించి, తర్వాత హైకోర్టుకు మార్చారు. 1996 నుంచి 2000 వరకు హైకోర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా, 2014 జులై నుంచి 2019 మే వరకు ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2006లో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. 2020 జనవరి 13న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై 2023 ఏప్రిల్ 10న మద్రాస్ హైకోర్టుకు వెళ్లారు. ఆయన్ను తిరిగి ఏపీ హైకోర్టుకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల కేంద్రానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ దేవానంద్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జస్టిస్ దేవానంద్ సోదరుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విజయనగరం జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్నారు.

## ర్యాంకర్లను సన్మానించిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు” అని సోషల్ మీడియా వేదికగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను కొనియాడిన మంత్రి, రాష్ట్రంలోని ఇతర విద్యార్థులకు వారు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

# స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా

- కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు
- బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం
- మిర్యాలగూడ లో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్




**సికె న్యూస్ ప్రతినిధి దేవరకొండ:**స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అని అడిగారు.బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.

కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు.తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూన్నారు అని ఆయన తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు భాస్కర్ రావు, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, చింతల శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

## రూ. 3.32 కోట్ల విలువ గంజాయి కాల్చివేత..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 482 కేజీలు, ఖమ్మం జిల్లాలోని 182 కేజీల గంజాయి దాహనం.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 14,**ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లలో పలుకేసుల్లో పట్టుకున్న 664 కేజీల గంజాయిని సోమవారం ద%-%హనం చేశారు.కాంట్రా బ్యాండ్ డిస్పోజల్ అధికారి ఖమ్మం జిల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి అదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ హౌజ్ అధికారులు వారి వద్ద వివిధ కేసుల్లో నిల్వ ఉన్న గంజాయిని తీసుక వచ్చి తల్లేడ మండలం గోపాల్ పేట లో ఉన్న ప్రభుత్వ అమోదిత ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటెడ్‌లో దాహనం చేశారు. దాహనం చేసిన 664 కేజీల విలువ రూ. 3.32 కోట్లు గా ఉంటుందని అంచనా వేశారు. గంజాయి దాహనం ఘటనలో డిప్యూటి కమిషనర్ తో పాటు ఇతర ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.





**సి కే న్యూస్, ఆత్మకూరు (%ూ%) సూర్యాపేట.**ఈ రోజు కొత్త రేషన్ కార్డు ల పంపిణి కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న సభకు బోరింగ్ తండ మరియు కొత్త తండా %ూం+% సంఘాల మహిళలు, లీడర్లు బయలుదేరడం జరిగింది.

కొత్త తండా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు.

బానోత్ వాగ్య నాయక్

# గిరిజన సమస్యల పై ఐటీడీఏ పిఓకు వినతి పత్రం ఇచ్చిన సేవాలాల్ సేన నాయకులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 14,**భద్రాచలం ఐటిడిఏ గ్రీవెన్స్ డే లో పిఓని కలిసి గిరిజన సమస్యల పై సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 80% గిరిజన ప్రజలు ఉన్న జిల్లా అని ఈ జిల్లాలో ఇల్లందు, టేకులపల్లి, కొత్తగూడెం, మణుగూరు ఏరియాలల్లో బొగ్గు నిక్షేపాలు మెండుగా ఉండి రాష్ట్ర ప్రభుత్వాని కోట్లల్లో ఆదాయం ఇస్తున్న జిల్లా గోదావరి పరివాహక ప్రాంతం అత్యదికంగా ఉండి అటవి సంపద కలిగిన జిల్లా భద్రాద్రి జిల్లా ఏజెన్సీ జిల్లాలో పుష్కలమైన సంపద ఉండి కూడ ప్రజలకు ప్రయోజనం మాత్రం అంతంత మాత్రమే ఉన్నదని అన్నారు గోదావరి నీళ్ళు భద్రాద్రి జిల్లావి ఆనీళ్ళు ఇవ్వకుండా సీతారామా ప్రజెక్ట్ కాల్వలద్వారా నీటిని వేరేజిల్లాల కు మళ్ళిస్తున్నారని. రాజీవ్ సాగర్ పేరిట, సీతారామా పేరిట కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేసి నీళ్ళను ఏజెన్సీ మండలాలకు దక్కనివ్వకుండా ఎడారి చేస్తున్నారని ధ్వజమెత్తారు. భద్రాద్రి జిల్లాలో అపారంగా ఉన్న బొగ్గును తవ్వి కోట్ల వ్యాపారం చేసుకొంటారు కోల్ బెల్ట్ ఏరియాలో లేస్తున్న దుమ్ము, దూళి వలన ఏజెన్సీ ప్రాంతాలు కాల్యూష్యానికి లోనై రోజురోజుకి క్యానర్ బారిన పడేవారిసంఖ్యం వేలల్లో ఉండి అవగాహన లేక చనిపోతున్నారనీ దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పిఓని తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంత హక్కులను కాపాడి జీవో నెం 03 ను పునరుద్దరించాలి. బంజారా బాష గోర్ బోలిని 08వ షెడ్యూల్లో చేర్చి జాతీయ భాషాగా గుర్తించాలి. నేషనల్ సెడ్యూల్స్ ట్రైల్స్ ఫార్మర్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులు ప్రభుత్వం గిరిజన రైతులకే ఉపయోగించేలా చేయాలి.

గోదావరి నీటిని సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందించి రోళ్ళపాడు చెరువునింపి సాగునీటిని అందించాలి. మణుగూరు, ఇల్లందు, కొత్తగూడెం, కోయగూడెం కోల్ బెల్ట్ ఏరియాలో దుమ్ముదూళి గాలిలో, నీటిలో, తినే ఆహారంలో చేరి క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రభుత్వం తక్షణ చర్యగా మెగా హెల్త్ క్యాంపు పెట్టి క్యాన్సర్ రోగులను గుర్తించి వైద్య చికిత్సలు ఇప్పించాలి. కోల్ బెల్ట్ ఏరియాలో జిల్లా కేంద్రాలల్లో క్యాన్సర్ హాస్పిటల్ని నిర్మించాలి ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, వీరేందర్ నాయక్ ,రమేష్ నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించలి.

**పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 14,**సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరం లో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు......

**ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు కొన్ని.**

సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డ గ్రామం వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి కి సంబంధించి 0.7 కుంటల భూమి కోల్పోయిన చెట్టుపల్లి ప్రభాకర్ రావు అనే రైతు తాను కోల్పోయిన భూమికి నష్టపరిహారం ఇప్పటివరకు అందలేదని, కావున త్వరితగతిన నష్టపరిహారం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఆర్డీవో కు ఎండార్స్ చేయడం జరిగింది.

కొత్తగూడెం ఎన్కె నగర్ లో నివాసం ఉంటున్న సాకా ఠాగూర్ తండ్రి పుష్పరాజు గత సంవత్సరం ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి కే ఎల్ ఆర్ కళాశాల నందు జాయిన్ అయ్యానని, కానీ అనారోగ్య కారణం చేత కళాశాలకు వెళ్లలేకపోయానని, తన ఒరిజినల్ సర్టిఫికెట్ల కోసం కళాశాలలను సంప్రదించగా మొత్తం ఫీజు చెల్లిస్తేనే తనకు సర్టిఫికెట్లు ఇస్తామని తెలియజేశారని, తన తల్లిదండ్రులు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నామని కావున తనకు తన యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం యానం బైలు గ్రామంలో నివాసం ఉంటున్న ముగితే గురవయ్య %o/శీ% వెంకయ్య తనకు పూర్వీకుల నుండి వారసత్వంగా రాజాపురం గ్రామం శివారులో సర్వే నెంబర్ 107/72/1 లో ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని, ఆ వ్యవసాయ భూమిని సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, తమ భూమికి నలువైపులా ఉన్న వ్యక్తులు తన వారసత్వ భూమిని ఆక్రమించుకున్నారని కావున తమ భూమిని సర్వే చేసి తన ఐదు ఎకరాల భూమికి హద్దులు నిర్ణయించేటట్లు చర్యలు చేపట్టాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో నివాసం ఉంటున్న కుంజా తిరుపతమ్మ భర్త: నరసింహారావు (లేటు) తాను ఒక నిరుపేద గిరిజన మహిళనని, పేదరికం వలన బ్రతుకు దుర్భరంగా మారినందున బ్రతుకుతెరువు కొరకు ఏదైనా పథకం క్రింద రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఐటిడిఏ పిఓ కు ఎండార్స్ చేశారు.

అశ్వరావుపేట మండలం పేరాయి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొంతమంది ప్రజలు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కొరకు ఎంపిక చేసిన జాబితా నుండి అనర్హులను తొలగించి, తమ గ్రామమునందు గల నిరుపేదలకు, వితంతువులు మరియు వికలాంగుల పేర్లు జాబితాలో చేర్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం హౌసింగ్ పిడి మరియు అశ్వరావుపేట ఎంపీడీవోకు ఎండార్స్ చేయడం జరిగింది.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం రైతులకు వంతెన దారి కష్టాలు



**జూలై 14 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం పోలంపల్లి పరిధిలో ఎన్ హెచ్ 44 కు వెళ్లే రైల్వే వంతెన నిర్మాణం రైతులకు ఇబ్బంది కరం వర్షం పడిందంటే చాలు వర్షం నీరు బ్రిడ్జి కిందకు చేరి రైతులు బోర్ల వద్దకు, వెళ్లి దుక్కులు దున్నడానికి వెళ్లాలంటే బ్రిడ్జి కింద నీరు నిలువడంతో ట్రాక్టర్ కూడా వెలకుండ వర్షం నీరు బ్రిడ్జి కిందికి చేరి ఎనిమిది అడుగుల వరకు నీరు నిలువ ఉండడంతో రాకపోకులకు ఇబ్బంది కలగడం జరుగుతుంది అట్టుగా రైతన్నలకు ఉన్న పొలాలు సుమారుగా 100 ఎకరాల వరకు ఉంటుంది అటుగా వెళ్లాలంటే రైతులు చేగుంట నుండి 6 కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుంది ప్రతి ఏటా ఇలానే సమస్యలు ఎదురవుతున్నాయి రైల్వే అధికారులకు సమాచారం అందించిన స్పందించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతూనే అన్నారు ఇకనైనా క్షేత్రస్థాయిలో పరిశీలించి బ్రిడ్జి కింద నిలుస్తున్న నీరును బయటకు పోయేలా శాశ్వత పరిష్కారం చూపాలని పొలంపల్లి గ్రామ రైతన్న కోరారు,

# కృష్ణ నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు...

**డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క**

**కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి లు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కూసుమంచి, జూలై -14:** కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

డిప్యూటీ సి.ఎం., రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ద చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.



గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్దరణ చేశామని అన్నారు.

రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భా%శీ%డాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ద ప్రాతిపదికన పునరుద్దరణ చేశామని తెలిపారు.


ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు.

రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాళ్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి...

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- 6.632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు
- చింతకాని మండలంలో పర్యటించి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని, చింతకాని మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం.




**సికె న్యూస్ ప్రతినిధి చింతకాని, జూలై -14:** మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు.

గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.

ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.

93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.

గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు.

జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నారని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.

కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.

అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు. మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 35 కోట్లతో సుబ్లైడ్ గ్రామ అభివృద్ధికి చర్యలు
- అర్హులందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/తిరుమలాయపాలెం, జూలై -14:**
పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

అజ్మీర తండా గ్రామంలో 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు.

గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు 27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు.

పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లైడ్ గ్రామంలో 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లైడ్ గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డు లోనీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు.

పాలేరు మరిపెడ రోడ్డు 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లెడ్ గ్రామంలో దాదాపు 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, నేటి నుంచి 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు.

22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటీ విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు.

గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.

పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెంట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ...

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -14:** ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

సింగరేణి మండలం గుడితండా గ్రామానికి చెందిన కొత్తూరి వీరమ్మ తనకు స్వాతంత్ర్య సమరయోధుల కోటాలో ఇంటి స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం నగరం జెడ్పీ కాలనీకు చెందిన సరికొండ జానకీ రామరాజు తమ ఇంటి నెంబర్ పై వేరే వారి పేరు వస్తున్నదని, తమ ఇంటి నెంబర్ పైన తమ పేరు వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

సింగరేణి మండలం చీమల పాడు గ్రామానికి చెందిన పాటి అనంత రాములు సర్వే నెంబర్ 154/2 నందు గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఖమ్మం నగరం వైఎస్సార్ కాలనీకు చెందిన బి.ప్రవళిక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

మధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఇక్కడ అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మధిరకు రాస్తూ వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ ప్రజావాణిలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రభావిత ప్రాంత మహిళలకు సువర్ణ అవకాశం.

- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- తేనెటీగల పెంపకంపై మహిళలకు ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి.
- ఓసీ ప్రభావిత ప్రాంత మహిళలు అర్హులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 14,** సింగరేణి యాజమాన్యం వారు తేనెటీగల పెంపకంపై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణ అందించి సంబంధిత పరికరాలతో ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఓ ప్రకటన ద్వారా కోరినట్లు చెప్పారు. జీకేఓసీ, వీకేఓసీ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల నిర్వాసితులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. (పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్ బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి, రాంపురం, తిప్పనపల్లి, అంబేడ్కర్ నగర్, సీతంపేట, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్, ప్రశాంతి నగర్ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి కలిగిన మహిళలు కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్లో ఈనెల 16వ తేదీ లోపు అప్లికేషన్లు అందించాలని పేర్కొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల ఆగ్రహం...

- వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా మొద్దునిద్ర వీడని రేవంత్ సర్కార్
- ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు
- రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థను నీరు గారుస్తున్నారు
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**సికె న్యూస్ ప్రతినిధి**
దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా రేవంత్ సర్కార్ మొద్దునిద్ర వీడడం లేదు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో,గురుకుల పాఠశాలలో,హాస్టల్స్ నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది అని అన్నారు.ప్రభుత్వ విద్యను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం అని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1100 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్య వ్యవస్థను నీరు గారుస్తున్నారు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 60మంది విద్యార్థుల మరణించడం జరిగింది అని తెలిపారు.పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో విద్యార్థులను పొట్టన బెట్టుకుంటున్న ముఖ్యమంత్రి అని అన్నారు.విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదు అని అన్నారు.రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలింది అని అన్నారు.కేసీఆర్ హయాంలో విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచింది అని గుర్తు చేశారు.విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆయన కోరారు.. రాష్ట్రంలో సంక్షేమ రంగం మొత్తం కూడా భ్రష్టు పట్టిపోయిందని విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో ఉన్నటువంటి గురుకుల, ఆశ్రమ , వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలలు మరియు అన్ని రకాల విద్యాసంస్థలలో కనీస పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచారంగా తయారైందని ఆయన అన్నారు.గతంలో జరిగినటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయకపోవడంతో మరల విద్యా సంవత్సరం ప్రారంభం కావడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు కనీసం ఆశ్రమ పాఠశాలను క్షేత్రస్థాయిలో సందర్శించకపోవడంతో ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని ఆయన ఆరోపించారు.



# హొంగార్డు రఘుపతి కుటుంబానికి 46వేలు ఆర్థిక సాయం..



తల్లాడ జులై 14 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన హొంగార్డు రఘుపతి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తన తోటి హొంగార్డులు ఆయన కుటుంబానికి 46వేల ఆర్థిక సాయం అందించారు. ఆ నగదును సోమవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తోటి స్నేహితుడు అకాల మృతి చెందటం దురదృష్టకరమన్నారు. రఘుపతి కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హొంగార్డ్లు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జేసికి ఎల్ హెచ్ పీ ఎస్ వినతి



సి కె న్యూస్ ప్రతినిధి, ఖమ్మం జూలై 14 : జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సోమవారం జాయింట్ కలెక్టర్ కు లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి (ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన చాలా కేసులు నిర్వీర్యం చెందుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ ప్రేరేపిత కేసులు మాత్రం రిమాండ్ వరకు పోతున్నాయని తెలిపారు. అసలైన పేద వర్గాల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఫాల్స్ కేసులుగా పోలీసు అధికారులు తేల్చిపడేస్తున్నారని , విమర్శలు , ఆరోపణలు వస్తున్నాయని వీటిపై దృష్టి సారించి , తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. అదేవిధంగా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన తరహాలోనే వాటిని రెవెన్యూ గ్రామాలుగా ప్రకటించి , తండాల సమగ్ర అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసి , ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.యుద్ధ ప్రతిపాదికపై ఈ అంశాలపై దృష్టి సారించి , చర్యలు చేపట్టాలని సూచించారు. వినతిపత్రం సమర్పించిన బృందంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రవీందర్ , శ్రీనివాస్ , నాగేందర్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ వెలిజర్ల స్కూల్ కు 10 ఫ్యాన్లు బహుకరణ

- 2004-2005 తాము చదువుకున్న పూర్వ విద్యార్థులు విద్యాలయానికి గుర్తింపుగా




సి కే న్యూస్ షాద్ నగర్:జులై 14:రంగా రెడీ జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో2004,2005, పదవ తరగతి చదువు కున్న పూర్వ విద్యార్థుల జ్ఞాపకార్థంగా పది ఫ్యాన్సు అందజేతా ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు మాట్లాడుతూ మేము చదువుకున్న క్రమంలో పాఠశాలకు సంబంధించిన వ్యసతులు సరిగా లేవని చాలా బాధపడే వాళ్ళమని మేము చదువుకునే కాలంలో వసతులు సరిగ్గా లేకపోవడం వల్లే మేము తక్కువ చదువుతో చాలా బాధపడుతున్నాము ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అన్ని రంగాలుగా విద్యార్థులకు సరైన సదుపాయాలు అందజేస్తున్నారు ఇలాంటి సమయంలోనే విద్యార్థులు విద్యా పై దృష్టి పెట్టి చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి ఉన్నతమైన చదువులు చదవాలని విద్యావంతుడైతేనే విలువ ఉంటుందని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు..

# స్వచ్ఛమైన మేక పాల విక్రయ కేంద్రాం ప్రారంభం

- గేద, ఆవు పాల కంటే మేక పాలు శ్రేష్టం - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 14, సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణ యందు స్వచ్ఛమైన మేకపాల విక్రయ కేంద్రం ఇందిరా మహిళా శక్తి షాప్ నెంబర్ ఐదు లో ప్రారంభం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని స్వచ్ఛమైన మేక పాల విక్రయ కేంద్రం ను ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేద, ఆవు పాల కంటే మేకపాలు ఎంతో శ్రేష్టమైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులతో ముచ్చటించి మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వారు విక్రయిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం వారు ఇచ్చిన మేకపాలను త్రాగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు తప్పని సరిగా మేకపాలు త్రాగించాలని ఇవి ఎంతో శ్రేష్టమైనవి స్వచ్ఛమైనవి అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల మేకలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మార్కెట్లో గేద, ఆవు పాలు లీటర్ 80 రూపాయల వరకు ధర ఉన్నదని అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చని ఇవి ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించినప్పటికీ రైతులకు 3000 నుంచి 4000 రూపాయలు అదనపు ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఈ మేకపాలను విక్రయించడం ప్రారంభించడం ద్వారా జిల్లాలో సంవత్సరానికి 50 కోట్ల వ్యాపారానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో మేకల పెంపకానికి పశు గ్రాసానికి అనువైనది అన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు.

మేక పాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ ఈ పాలలో తక్కువ కొవ్వు అధిక మాంసకృత్తులు ఉండడం వల్లన ఎదిగే పిల్లలకు మంచిదని అదే విధంగా తేలికగా జీర్ణమయ్యే ఆహారం కాబట్టి అన్ని వయసుల వారు ఆహారంగా తీసుకోవచ్చు అని అన్నారు.ఓమెగ 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండడం వలన గుండె ఆరోగ్యానికి మంచిది అని, యాంటీ క్యాన్సర్ గుణాలు కలిగి ఉంటుంది, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి,రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది అని తెలియజేసినారు .ఇంకా అనేక లాభాలు ఉన్న మేక పాలను ప్రజారోగ్యం పట్ల ఒక మంచి ఆహార ఔషధంగా ఉంటుంది అన్నారు. యాంటీ క్యాన్సర్ లక్షణాలు కలిగి ఉంది.పురుషుల లైంగిక ఆరోగ్యానికి సహాయపడుతుంది.పెరుగు, మజ్జిగ, జున్ను, చీజ్ వంటి ఉత్పత్తులు తయారు చేయవచ్చు.మహిళలు, గిరిజనులకు ఆదాయ మార్గం ఉంటుందని ప్రకృతిని అడవులను కాపాడే ప్రత్యామ్నాయ. షేర్ కాల్షియం, మెగ్నీషియం అధికంగా ఉండే పాలు సహజంగా ఎ2 ప్రోటీన్ గల ప్రకృతి వడి మేక పాలు అని వారు అన్నారు.ఈ యొక్క స్టాల్ ద్వారా ప్రజలకు నిరంతరంగా మేక పాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి కి సుచించినారు, ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డా.యం. వేంకటేశ్వర్లు,డా.అరుణ భారతి, డా.జి. ఆనంద రావు, డా.సిహెచ్.బాల క్రిష్ణ, డా.వి. సంతోష్, డా.కాత్యయని,డా.రమేష్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు,మేప్మ పి డి సిహెచ్.రాజేష్ , టిఎంసి వేంకటేశ్వర్లు ,మేప్మ సిబ్బంది అర్ పి లు,సిఓ లు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలి

- దళితులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు
- ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- ఖమ్మంలో ఎస్సీ మోర్చా ఆందోళన
- ఖమ్మంలో అట్టుడికిన బీజేపీ కార్యకర్తలు
- ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన
- అరెస్టలతో ఉద్రిక్తత"పోలీసుల మధ్య తోపులాట




సి కె న్యూస్ ప్రతినిధి: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా నియమితుడైన రామ్‌చందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన విమర్శలు, రోహిత్ వేముల ఘటనను ఆధారంగా తీసుకుని పెట్టిన ఆరోపణలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అయితే ఖమ్మంలో బీజేపీ కార్యకర్తలు బహిరంగంగా వీటికి వ్యతిరేకంగా తిరుగుబాటు పలికారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం ఎదుట రాజకీయ ఉగ్రతను కలిగించింది. నేతల ఘాటు వ్యాఖ్యలు, పోలీసులు అరెస్టులు చేసిన తీరుతో ఈ అంశం మరింత రసవత్తరంగా మారింది. దళిత గౌరవం, రాజ్యాంగ విలువలు, పార్టీలు చెప్పే మాటల వెనక ఉన్న నిజాయితీపై ఈ సంఘటన తీవ్ర చర్చకు దారి తీస్తోంది.

తెలంగాణలో రాజకీయ సంచలనానికి కేంద్రంగా మారిన రామ్‌చందర్ రావు నియామకంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు దళితుల మనోభావాలను గాయపరిచినట్లు ఖమ్మంలో బీజేపీ, ఎస్సీ మోర్చా కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని 'బట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలి', 'దళిత గౌరవాన్ని తుంగలో తొక్కే ప్రయత్నాన్ని అంగీకరించము' అంటూ నినాదాలతో ఆవేశంగా స్పందించారు.

నిరసన ప్రదేశంలో క్షణాల్లోనే వాతావరణం ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లు బట్టి విక్రమార్కపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. "రామ్‌చందర్ రావు నియమానం న్యాయబద్ధమైనది. ఆయనపై ఎలాంటి నేర రుజువులు లేవు. ఆయనను లక్ష్యంగా చేసుకొని భట్టి చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. దళితుల గౌరవాన్ని బీజేపీ ఎల్లప్పుడూ కాపాడుతోంది. రాష్ట్రపతి స్థాయిలోనూ, కేంద్ర మంత్రిత్వ పదవుల్లోనూ దళితులకు అవకాశాలు ఇచ్చింది బీజేపీయే. భట్టి గారికి కాంగ్రెస్ పార్టీలో సరైన గౌరవం లేకపోవడమే ఇలా బురద జల్లడానికి కారణం," అని ఆరోపించారు. కోటేశ్వరరావుతో పాటు ఎస్సీ మోర్చా నేతలు కూడా బట్టి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రోహిత్ వేముల పేరిట సున్నితమైన అంశాలను రాజకీయ లబ్ధికోసమే వాడుకుంటున్నారన్నారు. "కోర్టు ఎలాంటి తప్పు నిర్ధారించని స్థితిలో, ఒక బాధ్యతగల డిప్యూటీ సీఎం ఇలా మాట్లాడడం అసభ్యంగా, అసహనంగా ఉంది. ఇది వ్యక్తిగత ద్వేషానికి రాజకీయ వేదికగా వాడుకున్న తీరుకు ప్రతీక" అంటూ మండిపడ్డారు.

నిరసన ఉదృతంగా సాగుతుండగా పోలీసులు అక్కడకు చేరుకుని శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో ఆందోళనను అడ్డుకున్నారు. అయితే నిరసన కారులు వెనక్కి తగ్గకపోవడంతో కార్యకర్తలు, పోలీసులు ఎదురెదురుగా నిలిచారు. నినాదాలు, తోపులాటల మధ్య పోలీసులు బీజేపీ కార్యకర్తలను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టులతో పాటు పోలీస్ వాహనాల్లోకి తరలించిన ఈ దృశ్యాలు నగరంలో ఉద్రిక్తత వాతావరణాన్ని నెలకొల్పాయి.

ఈ నిరసన రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భట్టి వ్యాఖ్యలు ఒకే సమయంలో దళిత చైతన్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా, బీజేపీపై అనవసరమైన మచ్చ వేయడమని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ నేతలు బట్టి క్షమాపణ చెప్పే వరకూ తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, గంటేల విద్యాసాగర్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ ఆల్లికా అంజయ్య, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ నున్న రవికుమార్, రీగల్ ప్రతాప్, చిన్ని కృష్ణ కందుల శ్రీకృష్ణ, తగరం శ్రీనివాస్, వీరెల్లి రాజేష్, విజయరెడ్డి, మంద సరస్వతి ,మణి, రుద్ర ప్రదీప్, బోయినపల్లి చంద్రశేఖర్, నకరికంటే సతీష్, శాసనల సాయిరాం, ఈదుల వీరభద్రం, గడీల నరేష్, ధనేకుల నారాయణ, దార్ల మల్లేశ్వరి, గుత్తా వంశీ, పమ్మి అనిత, జ్వాల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బానోత్ కిషన్ నాయక్



సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవిత పై అనుచితంగా మాట్లాడి సభ్య సమాజం సిగ్గుపడే విధంగా ఉదాహరణలు చెప్తున్నా చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈరోజు ఖమ్మం ఏ.సీ.పి ని కలిసి తీన్మార్ మల్లన్న పై కేసు నమోదు చేయాలని కంప్లైంట్ ఇచ్చిన తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ, మల్లన్న బీ.సీ సమాజానికి దూరం పోతున్నాడని, బీ.సీ లు నమ్మడం లేదని బీ.సీ లు కవితకు దగ్గరవుతుండడం ఊర్వలేక బీ.సీ లను దూరం చేయాలని బీ.సీ లకు రాష్ట్ర అధికారం రావడం ఇష్టం లేని తీన్మార్ మల్లన్న కవితను నువ్వు బి.సి వా బి.సి ఉద్యమంతో నీకు ఏమి సంబంధం అని కంచం పొత్తు, మంచం పొత్తులేవని, అవహేళనగా నేను మాట్లాడుతున్నది ఆడబిడ్డతో అని ఆలోచన లేకుండా మహిళల పట్ల గౌరవం లేని మల్లన్న

బేషరతుగా కవితకి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రసాద్, చందు, శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు అప్పయ్య, సంక్రాంతి చిత్రాలకు అంతర్జాతీయ అవార్డుల పంట

సి కె న్యూస్ ప్రతినిధి: ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు కొత్తపల్లి శేష రచన దర్శకత్వం వహించిన కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కే 25 చిత్రాలకు ప్రతిష్టా త్మక అంతర్జాతీయ స్థాయి అవార్డులు లభించాయి. కల్లూరు అప్పయ్య, సంక్రాంతి 2కే 25 అనే రెండు చిత్రాలకు గాను ఇంటర్నేషనల్ మలేసియా సినీ అవార్డ్స్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ రచయిత అవార్డు, ఉత్తమ దర్శకుని అవార్డు, ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డులు కొత్తపల్లి శేషుకి, ఉత్తమ నిర్మాత అవార్డు ప్రముఖ విద్యావేత్త, మీడియా అధినేత గుజ్జారి శ్రీధర్ బాబుకి, ఉత్తమ నటుడు అవార్డు ప్రముఖ యాంకర్, నటుడు మొగిలి గుణకర్ కి, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నల్లగట్ల కిశోర్ బాబుకి, ఉత్తమ నటి అవార్డులు మహేశ్వరీ నాయుడు, యామిని లకు ప్రకటించారు. త్వరలో సినీ ప్రముఖుల ద్వారా ఈ అవార్డులు విజేతలకు అందజేయనున్నట్లు మలేసియా ఇంటర్నేషనల్ అవార్డు కమిటీ తెలియజేసింది. ఈ సందర్భంగా రచయిత దర్శకుడు కొత్తపల్లి శేషను, నిర్మాత గుజ్జారి శ్రీధర్ బాబు ను, మొగిలి గుణకర్ ను కిషోర్ బాబును, మహేశ్వరి, యామినిలను, కో డైరెక్టర్ రవి తోప్ ను, కెమెరా మెన్ ఉదయకుమార్, చందులను నగరానికి చెందిన పలువురు కళాకారులు, కళా సంస్థల ప్రముఖులు అభినందించారు. తమకు ఈ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు రావడానికి తమ టీమ్ వర్క్ కారణమని నిర్మాత శ్రీధర్ బాబు,కొత్తపల్లి శేష మొగిలి గుణకర్, రవితోప్, కిషోర్ తదితరులు అన్నారు. ఈ అవార్డు ల కమిటీ కి ధన్యవాదములు తెలియజేస్తూ త్వరలోనే ఒక పెద్ద సినిమా కి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.



## సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ

- భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు మహాసభలు దోహద పడాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం




**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు కోరారు. స్థానిక సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి పోరాటాలు తప్పవని అందుకు -అనుగుణంగా కార్యక్రమాలు తీసుకోవాలని ఆయన సూచించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం తోట రామాంజనేయులు -అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాగం హేమంతరావు మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలే ఎజెండా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించడం లేదని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి కార్పొరేట్ల మేలు కోరుతూ మాత్రమే పాలన సాగిస్తుందని, రైతులు, కార్మికులు, దిగువ మధ్యతరగతి పేదలకు సంబంధించి ఏ సానుకూల నిర్ణయం కేంద్ర ప్రభుత్వం నుంచి రాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పాట పాడుతున్నా వాస్తవ లబ్దిదారులను సంతృప్తి పర్చలేకపోతుందని హేమంతరావు తెలిపారు. రుణమాఫీ విషయంలో రైతులను సంతృప్తి పర్చలేకపోయిందని ఇప్పటికైనా రెండు -లక్షల పైబడి రైతులకు సంబంధించి రుణమాఫీని అమలు చేయడంతో పాటు రైతుబీమా, పంటల బీమా పథకాన్ని ఈ ఏడాది నుంచే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్లుగా ఆరు హామీలను అమలు చేసేందుకు సిద్ధం కావాలని ఆయన కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమ నేపథ్యంలోనే 100 ఏళ్లు పూర్తి చేసుకుంటుందని ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామన్నారు. మహాసభల సంవత్సరం సందర్భంగా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు =జరుగుతున్నాయని ఈ క్రమంలో ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో ఖమ్మంజిల్లా 23వ మహాసభలు జరగనున్నాయన్నారు. ఈ మహాసభల్లో జిల్లాలో ఉన్న వనరుల వినియోగం, ప్రజా సమస్యలు, పార్టీ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేయాలని అందుకు -అనుగుణంగా పోరాటాలు నిర్వహించాలని హేమంతరావు తెలిపారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ 600 మంది ప్రతినిధులు జిల్లా మహాసభకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరవుతారని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం, జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు. కార్యవర్గ -సమావేశంలో మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు ముద్దు వినోద్ మృతి



**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రముఖ వాస్తుశిల్పి ముద్దు వినోద్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఎంపీ రవిచంద్రకు వినోద్ 35 ఏండ్లుగా సన్నిహిత మిత్రుడు.కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వినోద్ సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు.ఆయన మృతి చెందినట్లు సమాచారం తెలియగానే ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ దంపతులు తమ కూతురు డాక్టర్ గంగుల గంగాభవానితో కలిసి బంజారాహిల్స్ లోని నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు.శోక తప్తులైన వినోద్ సతీమణి విమలశ్రీ, కూతురు ఛాయ సింధూజ,కుమారులు విశ్వనాథ్, విశ్వజిత్ లను ఓదార్చారు,తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు,ప్రగాఢ సానుభూతి తెలిపారు.స్వర్గీయ వినోద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు,ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు.మాజీ ఏమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డిలు వినోద్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

## కార్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో AIRTWF (CITU) యూనియన్ వినతి

**సికే న్యూస్ ప్రతినిధి**



ఖమ్మం జిల్లాలో అనేకమంది డ్రైవర్లు%ు% ఓనర్లు కారు నడుపుకుంటూ జీవన సాగిస్తున్నారు అయితే ఖమ్మం ప్రభుత్వ కార్యాలయాల్లో అద్దె కారులు బదులు ప్రభుత్వాధి కారులే సొంత కారులు వాడుతున్నారని, సొంత కమర్షియల్ కారులు తీసుకున్న డ్రైవర్ కం ఓనర్లు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కార్ ట్రావెల్ వారు కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్నారని ఖమ్మం కొత్త బస్టాండ్ దగ్గర సర్వీస్ వాహనాలు పెట్టడం వల్ల నష్టపోతున్నారని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కలెక్టర్ గారు ఆర్ఎం గారికి అలాగే ప్రభుత్వ శాఖలు చూసే వారికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ూా×=ఔఖీ (జ×ుఖ%) జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ధరవత్ రాందాస్, %జ×ుఖ% జిల్లా ఉపాధ్యక్షులు పేరుమల్లపల్లి మోహన్ రావు, నాయకులు నరసయ్య యాసీన్ తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవ విజయవంతానికి పటిష్ట కార్యాచరణ...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రత పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ
- రెవెన్యూ, అటవీ భూముల సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -14**
వన మహోత్సవం విజయవంతానికి ప్రణాళిక చేసి, పటిష్ట కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి రెవెన్యూ, అటవీ భూములు, వన మహోత్సవం, ప్రభుత్వ గురుకులాల్లో శుచి, శుభ్రతపై రెవెన్యూ, అటవీ, గురుకులాల ప్రాంతీయ అధికారులతో సోమవారం సమీక్షించారు.

జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలాల వారిగా 10 ఎకరాలకు తక్కువ కాకుండా బ్లాకుల గుర్తింపు చేయాలన్నారు. అటవీ యేతర భూముల్లో మియావాకి తరహాలో మొక్కలు నాటి ప్రకృతి వనాల ఏర్పాటు చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ కు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థలాల గుర్తింపు చేసి, పిట్టింగ్, ప్లాంటింగ్ కి ప్రణాళిక చేయాలన్నారు. జూలై ఆఖరి వారంలోగా బ్లాకుల్లో ప్లాటింగ్ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఇప్పటికే 7 మండలాల్లో గుర్తించిన బ్లాకుల్లో ఏ తరహా మొక్కలు నాటాలి, వాటరింగ్, వాచ్ అండ్ వార్డ్ తదితర అన్ని ఏర్పాట్లకు ప్రణాళికాబద్ధంగా అటవీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కు కార్యాచరణ ప్రణాళిక చేయాలన్నారు. రహదారుల కిరువైపుల బుష్ క్లియరెన్స్, పిట్టింగ్ చేపట్టి, రహదారుల కిరువైపుల పచ్చదనం పెంపొందించాలన్నారు.

ప్రభుత్వ గురుకులాల్లో ఒక్క చోట ఫుడ్ పాయిజన్ అనే మాట రాకూడదని, ఈ దిశగా సంబంధిత ఆర్సీఓ లు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం గురుకులాల్లో పిల్లలకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని అన్నారు. శుచి, శుభ్రమైన ఆహారం పిల్లలకు అందించేలా చూడాలన్నారు. తహసీల్దార్ లు వారి పరిధిలోని ప్రభుత్వ గురుకులాల సందర్శన వారానికి ఒక సారైనా చేపట్టి, పరిసరాలు, కిచెన్, వంటలు ఎలా జరుగుతున్నాయి తనిఖీలు చేయాలని, పిల్లలతో భోజనం చేయాలని, పిల్లలకు, సిబ్బందికి శుచి, శుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. టేస్ట్ కమిటీ, ఫుడ్ కమిటీ, హైజిన్ కమిటీ, హెల్త్ కమిటీ, స్టూడెంట్ కమిటీ లు క్రియాశీలకంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. శాఖల వారిగా ప్రభుత్వ గురుకులాల్లో ఆర్సీవోలు చేపడుతున్న పర్యవేక్షణ చర్యలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మండలాల వారిగా ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, అటవీ భూముల పరిస్థితిపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. అటవీ, రెవెన్యూ భూముల వివాదాలు జాయింట్ సర్వే తో ఇరు శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలి. మండలాల నుండి సమాచారం సంబంధిత తహసీల్దార్ ల నుండి రావాలని అన్నారు. ఏ సంఘటన జరిగిన అది వెంటనే తహసీల్దార్ లు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఆర్డీవోలు నర్సింహారావు, వివిధ శాఖల ఆర్సీవోలు, రాజేందర్ గౌడ్, అదనపు డిఆర్డీవోశిరీష, జిల్లాలోని ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యపై గ్రీవెన్స్ లో ఎక్స్ కార్పోరేటర్ తోట రామారావు



**సి కె న్యూస్ ప్రతినిధి**
48వ డివిజన్ లో ప్రభుత్వ అధికారుల అనాలోచిత దిశగా ముందుకెళుతున్న గొల్లపాడు ఛానల్ కాలువ నిర్మాణం పై ఉవెత్తున ఆందోళన చేస్తున్న డివిజన్ ప్రజల తరఫున న్యాయం చేయాలని గ్రీవెన్స్ డే లో
అందుబాటులో ఉన్న ఖమ్మం జాయింట్ కలెక్టర్, మరియు కార్పొరేషన్ కమిషనర్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సమస్యపై ఎక్స్ కార్పొరేటర్ తోటరామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రి నుంచి మామిళ్ళగూడెం, సారధి నగర్,చాపల హౌస్ మీదుగా వచ్చే మురుగునీరు వెళ్ళే పాత కాలువను వెడల్పు చేయకుండా మరో కొత్త కాలువ నిర్మాణాన్ని 46వ డివిజన్ లో నుంచి డివిజన్ కింది భాగానికి కాకుండా 48వ డివిజన్ పై ఎత్తు భాగం %ఖీజ×% వైపు మళ్లించే దిశగా చేస్తున్న నిర్మాణం వల్ల పద్మావతి నగర్, వెంకటేశ్వర నగర్, బొక్కల గడ్డ , బీరప్ప గుడి ప్రాంతలు మురుగునీటితో జలమయమవుతాయని ఇప్పటికే మున్నేరు నీటి ప్రవాహంతో గత కొన్ని సంవత్సరాలగా ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతున్న విషయం అధికారులకు తెలుసునని వర్షాకాలం వస్తే మా గుండెల్లో భయాందోళనతో ముప్పు ఎటువైపు నుంచి వస్తుందని ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో అధికారులు అనాలోచితంగా తీస్తున్న గోళ్లపాడు ఛానల్ కాలువ నిర్మాణంతో మాకు ఆస్తి నష్టం తో పాటు ప్రాణం నష్టం కూడా ఉందని వేలాది కుటుంబాలు ఇంటిల్లిపాది రోడ్డుపై బైఠాయించి ధర్నా చేయడం జరిగింది. డివిజన్ కార్పొరేట్ గా మీరు స్పందించిన ఎడల
వేలాది మా కుటుంబాలు నిరసన దిశగా ముందుకెళ్తామని వారు హెచ్చరించిన దరిమెల ఈరోజు జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ గ్రీవెన్స్ లలో ఈ సమస్యకు పరిష్కారం చూపించే దిశగా న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కావున అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి ఈ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. ఈ గ్రీవెన్స్ లో ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, కిషన్ నాయక్,బాబా, కునుపూరి మహేష్, కునుపూరి మధు రవీందర్, ప్రభాకర్, బాధిత కుటుంబాలు పాల్గొనడం జరిగింది.

## కాలేజీ సెంటర్ అడ్డా ఆటో వర్కర్లకు న్యాయం చేయండి

**ఐటీడీఏ పీవో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాహుల్ ని కోరిన ఆటో కార్మికులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 14,** భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్ వద్ద గల అడ్డా నుండి కూనవరం చింతూరు ప్రాంతాలకు ఆటో సర్వీసులు ప్రతిరోజు నిర్వహించుకుంటూ సుమారు 200 కుటుంబాలను పోషించుకుంటున్నామని, కొంతమంది వ్యక్తులు అడ్డాను ఆక్రమించి అక్రమ కట్టడం నిర్మించడం ద్వారా ఆటోలకు అడ్డా లేకుండా చేస్తున్నారని సోమవారం నాడు ఆటో కార్మికులు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ని కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు కాలేజీ గ్రౌండ్ వద్ద గల అడ్డా నుండి కూనవరం చింతూరు వి ఆర్ పురం ప్రాంతాలకు 200 పైగా ఆటోలు ప్రయాణికులను తీసుకుని వెళ్లి వస్తుంటాయని ప్రస్తుతం ఆ అడ్డాపై కన్నేసిన కొంతమంది స్థానిక అధికారులను లోబర్చుకొని తమకు అడ్డా లేకుండా చేసి తమ కుటుంబాలను రోడ్డును పడటానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు వాపోయారు.
గతంలో ఐటీడీఏ పీవో గా పనిచేసిన నటరాజ్ గుల్జార్ చింతూరు కూనవరం ప్రాంతాలకు వెళ్లే ఆటోల కోసం అధికారులతో మాట్లాడి ఆటో అడ్డాకు స్థలం కేటాయించాలని వారు తెలిపారు. ఇటీవల గ్రామపంచాయతీ అధికారులు సులభ కాంప్లెక్స్ నిర్మించగా దాని ప్రక్కన ఉన్న ఆటో అడ్డా స్థలంలో కొంతమంది రేకులు షెడ్యూల్ వేసుకొని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని కావున గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయిన మీరు కలుగజేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు. ఈ ఆటోల మీద జీవించే కుటుంబాలలో అధిక శాతం గిరిజన కుటుంబాలని వారు తెలిపారు. దీనికి స్పందించిన పిఓ మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు కూడా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మర్మం శంకర్ రాయల శ్రీను తుమ్మారపు కోటేశ్వరరావు గొల్ల నరేష్ యాదగిరి రవీందర్ మహేష్ సతీష్ తోపాటు గిరిజన రంగాల నాయకులు పూనం వీరభద్రం, పూనం కృష్ణ , సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయకుమార్



**సి కే న్యూస్ షాద్ నగర్ జులై 14:** బీసీల రిజర్వేషన్ల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చింతపండు నవీన్ అలియాస్ (తీన్మార్ మల్లన్న) చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడం కోసం కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాలలో బీసీసదస్సులు, ధర్నాలు, దీక్షలు చేపడుతూ, ఢిల్లీలో కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినా సందర్భంగానే రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ లకు కట్టుబడి ఉన్నాం అని చెప్పి ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపారని అన్నారు. ఈ సందర్భం గా జాగృతి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుంటే ఆ సంబరాలను పురస్కరించుకొని తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా, ఒక జర్నలిస్టుగా ఉంటూ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు ఎమ్మెల్సీ కవిత, తెలంగాణ మహిళ లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మల్లన్న ఎమ్మెల్సీగా తెలంగాణ శాసనమండలి చైర్మన్ అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. ఇంతటి దిగజారుడు, నీచమైన మాటలను బహిరంగ సభలలో మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిని పాడు చేస్తూ కవిత గౌరవాన్ని భంగపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అడిగెందుకు వెళ్లిన జాగృతి నాయకులను భౌతికంగా దాడి చేయడమే కాకుండా కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండించారు.

# జర్నలిస్ట్ కేపీ కారు అద్దాలు ధ్వంసం..

- అర్ధరాత్రి అగంతకుడి నిర్వాకం..
- నిజాలు రాస్తున్నందుకే టార్గెట్ చేశారా..?
- సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేసిన కేపీ
- మీడియా పై దాడిని ఖండించిన సి కే న్యూస్ షాద్ నగర్ రిపోర్టర్ శేఖర్ గౌడ్



**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 14:** నిత్యం తన అక్షరాల ద్వారా అభ్యుదయాన్ని సృష్టిస్తూ జర్నలిస్టుగా నిజాలను నిర్భయంగా రాస్తున్న ఎం.డి ఖాజాపాష (కేపీ) తార్ జీప్ కారు అద్దాలను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశారు. ఇటీవల పలు అంశాల మీద ఆసక్తికరమైన కథనాలను అందిస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్న జర్నలిస్ట్ కెపి వార్తల్లో నిలిచాడు. దీనితో అతనిపై అక్కసు తోనే ఎవరో ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని భావిస్తున్నారు. కేపీ ఇంటి పక్కన గల పార్కింగ్ స్థలంలో చాలా కార్లు పదుల సంఖ్యలో నిలబడి ఉంటాయి. కానీ ప్రత్యేకంగా కేపీ కారును మాత్రమే టార్గెట్ చేసి అద్దాలను పగలగొట్టారు. వాహనం వెనుక భాగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. 12 గంటలు దాటక సిసి ఫుటేజ్ లో నమోదైన అంశాలను పరిశీలిస్తే ఆ సమయంలో కుక్కలు కారు వద్దకు వచ్చి అరిచాయి. కారు అద్దాన్ని దోహదం చేసిన శబ్దాలు పెద్దగా వినిపించాయి. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు. జర్నలిస్ట్ కేపీ వాస్తవాలు వెలుగులోకి తెస్తున్నందుకే తట్టుకోలేని కొందరు నాయకులు ఈ విధ్వంసానికి పాల్పడి ఉంటారని, వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి. కాగా దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కేపీ తెలిపారు...

# నిబంధనల ప్రకారం రెవెన్యూ వ్యవస్థలో విధులు నిర్వహించాలి.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- భూ భారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
- ప్రజాప్రతినిధుల ద్వారా అందే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి
- నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేసే మీసేవ కేంద్రాల పట్ల కఠినంగా ఉండాలి
- అభివృద్ధి పనుల పెండింగ్ భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలి
- రెవెన్యూ శాఖపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -14:**
నిబంధనల ప్రకారం రెవెన్యూ వ్యవస్థలో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని తహసిల్దార్, ఇతర రెవెన్యూ కార్యాలయాల్లో క్లీన్ వర్కింగ్ ఎన్విరాన్మెంట్ మెయింటైన్ చేయాలని అన్నారు. ప్రజలతో సత్సంబంధాలు పెట్టుకోవాలని, కార్యాలయ ప్రాంగణంలో ఎటువంటి దళారులకు ఆస్కారం ఇవ్వవద్దని, ప్రజల నుంచి నేరుగా సమస్యలపై దరఖాస్తులు తీసుకుని నిర్దిష్ట సమయంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

రెవెన్యూ వ్యవస్థపై నమ్మకంతో ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టి అనేక సర్వీసులను క్షేత్రస్థాయిలో అందించేలా నిబంధనలను రూపొందించిందని అన్నారు. ప్రతి మండలంలో భూభారతి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.

మండలాలకు జిల్లా కలెక్టరేట్, మంత్రులు, పార్లమెంటు సభ్యులు ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత కల్పించి పరిష్కరించాలని అన్నారు. ప్రజా ప్రతినిధి ఒక దరఖాస్తు పంపినప్పుడు దానిపై తప్పనిసరిగా మనం జవాబు చెప్పాలని, నిబంధనల ప్రకారం చేయలేని పక్షంలో కూడా ఆ అంశాన్ని వివరించాలని కలెక్టర్ తెలిపారు.

మండలంలో మీసేవా ఆపరేటర్లను పూర్తి స్థాయిలో తహసిల్దార్ పర్యవేక్షించాలని, నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేసినట్లు తెలిస్తే లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ మీ సేవా దరఖాస్తులను ఎప్పటికప్పుడు సిటిజన్ చార్టర్ ప్రకారం సకాలంలో పరిష్కరించాలని అన్నారు.

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు కూడా సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడాలని అన్నారు. కోర్టు కేసుల్లో స్పష్టమైన కౌంటర్లు దాఖలు చేయాలని, లీగల్ సెల్ తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

నీటి పారుదల ప్రాజెక్టు, రైల్వే లైన్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, మున్నేరు రిటైనింగ్ వాల్, తదితర అభివృద్ధి పనుల పెండింగ్ భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే ప్రాజెక్టులను కొంత మంది కోసం నిలిపి వేయడానికి వీలు లేదని, భూమి నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తరపున తగిన పరిహారం అందిస్తామని, భూ సేకరణ ఆలస్యం అవుతున్న కొద్ది ప్రాజెక్టు కాస్ట్ గణనీయంగా పెరుగుతోందని అన్నారు. మన పరిధి మేరకు అత్యధికంగా పరిహారం నిర్వాసితులకు అందేలా చూడాలని, భూ సేకరణ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి వద్ద పెండింగ్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేస్తే ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టు సిద్ధం అవుతుందని, 97 శాతం రోడ్డు నిర్మాణ పనులు జరిగాయని, మిగిలిన పనులకు భూ సేకరణ పూర్తి చేసి ప్రజలకు త్వరగా రోడ్డు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత కల్పించిందని, పనులు, భూ సేకరణ సమాంతరంగా జరగాలని అన్నారు.

భూ భారతి దరఖాస్తులలో వేగంగా పరిష్కారం చేసేందుకు అవకాశం ఉన్న దరఖాస్తులకు ప్రాదాన్యత ఇచ్చి ముందుగా పరిశీలించాలని అన్నారు. సక్సెషన్ కేసులను ఫాలో అప్ చేసి వివాదాలు లేకపోతే పరిష్కరించాలని అన్నారు.

విపత్తుల సమయంలో ముందుగానే సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. విపత్తుల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పక్కా ప్రణాళిక ఉండాలని, రిలీఫ్ సెంటర్ లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. విపత్తుల సమయంలో ప్రాణ నష్టం జరగకుండా మనమంతా పని చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, ఎస్డీసి రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, తహసిల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే ఇవ్వాలి.



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఫిక్స్ వేతనం 10000 రూపాయలు అమలు చేయాలి.
పిన్నింటి రమ్య డిమాండ్.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న కోడిగుడ్ల బిల్లులు వంట బిల్లులు పెండింగ్ లో ఉన్న పారితోషకాలు వెంటనే రిలీజ్ చేయాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి రమ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం రోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ధర్నాలో పిన్నింటి రమ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఎన్నికల సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవతి రెడ్డి 2023 సమ్మె సందర్భంగా సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తే మధ్యాహ్న భోజన కార్మికులకి అందరికీ ఫిక్స్ వేతనం 10000 అందజేస్తామని మధ్యాహ్న భోజనానికి సరుకులు కోడిగుడ్లు అన్ని ప్రభుత్వం సప్లై చేస్తుందని వంట సెడ్స్ నిర్మిస్తుందని హామీ ఇచ్చారని కానీ నేటికీ రెండు సంవత్సరాలు కాలం అవుతున్న ఇచ్చిన హామీ అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

వారానికి మూడు కోడిగుడ్ల ప్రభుత్వం సరిపోను బడ్జెట్ ఇవ్వాలని రోజుకు రెండు కూరలకు సరిపోను డబ్బులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ఉపేందర్ సిఐటియు జిల్లా నాయకులు రాందాస్ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకులు చిర్ర రాజ్యం రాధమ్మ స్వప్న, సుగుణ, తిరుపతమ్మ, సుహాసిని, అరుణ, రజిని, తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేయకు నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు.

వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

డిమాండ్లు అన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తానని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు సత్వర పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల జారీ
- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి



**సికే న్యూస్ ప్రతినిఫి,ఖమ్మం జూలై 14:** ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు.

ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, తదితర సమస్యలను యూనియన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అంశం చాలా ప్రాముఖ్యమైనదని, ఈ సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఎవరు కూడా అధర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, ఆర్ టి వి ఉదయ్, టి. ఎస్.చక్రవర్తి , సీనియర్ నాయకులు రామ్ శెట్టి విజేత, మందుల ఉపేందర్,హరీష్, శ్రీధర్ శర్మ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి ఉపాధ్యక్షులు ముత్యాల రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిష అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు మూల జీవన్ రెడ్డి, మెట్రో వెంకటరెడ్డి, పానకాలరావు,అంతోటి శ్రీనివాస్, వెంకటకృష్ణ, మోహన్, గోవిందు, వంగూరి ఈశ్వరి, తిరుపతిరావు, వుల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, ఆర్ టి వి.శేఖర్ , ఎస్.యాదగిరి, డి.సాయి, సీకే న్యూస్ ఉపేందర్, పులి శ్రీను, పెంటి వెంకటేశ్వర్లు, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, వేణుగోపాల్, పి.వి. సునీల్, సతీష్, సాయి కార్తీక్, గణేష్, మురళి, కళ్యాణ్, నున్న నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఉద్రిక్తత..ఎస్సీ మోర్చా నేతపై దాడి

- భట్టి వ్యాఖ్యలపై నిరసన... కాంగ్రెస్ కార్యకర్తల దాడి కలకలం.
- శాంతియుత ఆందోళన హింసాత్మకంగా మారిన ఘటన.
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు.

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం,జూలై 14.**
ఖమ్మం నగరంలో అభ్యర్థుల విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతులకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు గుండాలు ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పై అమానుషంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. సోమవారం జరిగిన ఈ దాడిలో గాయాల పాలైన కొండేటి శ్రీధర్ ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్రాధ్యక్షుడు రామచంద్ర రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క చేసిన అనుచిత వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు ఖమ్మం నగరంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు.

అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు భట్టి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో అక్కడ ఘర్షణాత్మక వాతావరణం ఏర్పడింది.

**ఆందోళన శాంతిభద్రతలకు సవాల్.. కాంగ్రెస్ వర్గం దాడి**

నిరసన కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు అనుచులు అక్కడికి చేరుకొని తీవ్ర ఆగ్రహంతో బీజేపీ వర్గాలపై దూశనలు ప్రారంభించారు. పరిస్థితి క్షణాల్లో వేడెక్కి తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ హడావుడిలో కాంగ్రెస్ అనుచులు కొండేటి శ్రీధర్పై ఫిజికల్గా దాడికి పాల్పడ్డారు. ఆయనకు ముఖం, భుజాల భాగాల్లో గాయాలయ్యాయి. ఈ దాడిని అక్కడే ఉన్న పోలీసులు అదుపుచేయడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది.



**ఆసుపత్రిలో చికిత్స.. భాజపా నేతల పరామర్శ**

గాయపడ్డ కొండేటి శ్రీధర్ను బీజేపీ కార్యకర్తలు వెంటనే సమీప ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. అతని ఆరోగ్య పరిస్థితిపై బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సహా పలువురు నేతలు ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. శ్రీధర్ పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్టు సమాచారం.

**ప్రజాస్వామ్యంలో వ్యతిరేకతలకు హింస తగదు**

ఈ ఘటనను బీజేపీ తీవ్రంగా ఖండించింది. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై తగిన స్థాయిలో రాజకీయంగా స్పందించాల్సిన కాంగ్రెస్ కార్యకర్తలు హింసను ఎంచుకోవడం దురదృష్టకరం అని అన్నారు. ఇకపోతే పోలీసుల తీరుపైనా విమర్శలు వస్తున్నాయి. భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొంటున్న నిరసన కార్యక్రమానికి తగిన భద్రత కల్పించడంలో పోలీసులు విఫలమయ్యారని బీజేపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి.

ఈ దాడిపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం తక్షణ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాష్ట్ర రాజకీయాల్లో ఇలాంటి ఉద్రిక్తతలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వ యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులకు మేం అండగా నిలుస్తాం.జర్నలిస్టు శేఖర్ గౌడ్

- జర్నలిస్ట్ ఖాజా పాషా కారు ధ్వంసం ఘటనపై జర్నలిస్టుల తీవ్ర ఖండన.
- ఐక్యంగా, న్యాయబద్ధంగా మేం వెనక్కి తగ్గం..!



**సి కే న్యూస్ షాద్ నగర్:జులై 14:** ప్రజాస్వామ్య వ్యవస్థలోని నాలుగోస్తంభంగా నిలిచే జర్నలిజం పై మళ్లీ వేధింపులు కొనసాగుతున్నాయా? అనే అనుమానాలకు తావిచ్చే ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా ఇంటి ఆవరణలో పార్క్ చేసిన కారుపై గుర్తుతెలియని దుండగులు దాడికి పాల్పడి వాహన అద్దాలను ధ్వంసం చేశారు. ఈ దాడిపై తీవ్రంగా స్పందించిన సి కే న్యూస్ రిపోర్టర్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా బయటపెడితే ఇలా దాడులు చేయడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇది పిరికిపంద చర్య. ఎవరికైనా కథనాల్లో అభ్యంతరాలుంటే న్యాయబద్ధంగా పోరాటం చేయాలి. కానీ అగంతకుల్లా దాడులు చేయడం సమాజానికి మంచి సూచిక కాదని వ్యాఖ్యానించారు. జర్నలిస్టులం అందరం ఐక్యంగా పోరాడుతామని, న్యాయబద్ధంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు . ఈ దాడికి పాల్పడిన వారిపై సమగ్ర విచారణ చేపట్టాలని, అదేవిధంగా ఎంతటి వారైనా న్యాయబద్ధంగా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు శేఖర్ గౌడ్ కోరారు. ఈ ఘటనపై బాధిత జర్నలిస్టు ఖాజా పాషా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల ద్వారా నిందితుల ఆనవాళ్లను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా, జర్నలిస్టుల సంఘాలు, పౌరసంఘాలు ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. మీడియా స్వేచ్ఛను అణచివేయాలని చేసే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశాయి.

# బెడ్‌పై జాన్వీ మతి చెడే భంగిమలు



యాషికా ఆనంద్ డ్రామా హింట్‌తో అద్భుతమైన లుక్‌ను పంచుకున్నారు




నేటి జెన్ జెడ్ కిడ్స్ లో జాన్వీ కపూర్ స్టైల్ వేరు. ఈ భామ తన కోస్టార్స్ కంటే అన్నిటిలో అడ్వాన్స్ డ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు స్టన్నింగ్ ఫ్యాషన్ సెన్స్, మేకోవర్ తో కట్టి పడేస్తుంది. స్టైల్ ఐకాన్ అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఈ జెన్ జెడ్ బ్యూటీ మరోసారి తనదైన స్టైల్ ఎలివేషన్ తో మతులు చెడగొడుతోంది.జాన్వీ టాప్ లెస్ దుస్తుల్లో కనిపించి టాప్ లేపేసింది. ఈ కపూర్ బ్యూటీ తనలోని ఇన్నర్ సొగసును ఆవిష్కరించే లోదుస్తులను ధరించింది. అయితే ఈ లోదుస్తులను కవరప్ చేస్తూ, బ్లాక్ కలర్ కోట్ ని కూడా జాన్వీ కపూర్ ధరించింది. ఒక ఫోటోలో జాన్వీ ఊలు జాకెట్ ని కూడా ధరించి కనిపించింది. ముఖ్యంగా బెడ్ పై రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన జాన్వీ.. రకరకాల డిజైనర్ లుక్స్ లో కనిపించి హృదయాలను కొల్లగొట్టింది.ఈ ఫోజులు చూడగానే యూత్ జాన్వీ భంగిమలకు మైండ్ బ్లాంక్ అయ్యిందని కామెంట్ చేస్తున్నారు. ఓ నెటిజన్ బెడ్ పై జాన్వీ భంగిమలు చూడగానే మతి చెడింది! అంటూ ట్వీట్ చేసాడు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరం వాట్సాపులు, సోషల్ మీడియాల్లో వైరల్ గా మారుతోంది.

కెరీర్ మ్యాటర్ కి వస్తే.. జాన్వీ కపూర్ ఇటీవలే ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటించింది. వెంటనే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సరసన – పెద్ది–లో అవకాశం అందుకుంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతున్న సంగతి తెలిసిందే. ఓవైపు చరణ్ తో షూటింగ్ లో పాల్గొంటూనే, మరోవైపు వరుసగా మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్లను జాన్వీ షేర్ చేస్తోంది.



క్రిస్టల్ డిసౌజా యొక్క గ్లామరస్ లుక్ అభిమానులను మంత్రముగ్ధులను చేస్తుంది

# మిల్కీ బ్యూటీ క్రేజీ లైనప్



ఇండస్ట్రీలోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫామ్ ను కంటిన్యూ చేస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. ఇప్పటికి కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్న తమన్నా మొన్నీమధ్య ఓదెల2 సినిమాతో ఆడియన్స్ ముందుకొచ్చింది. తమన్నా ప్రధాన పాత్రలో నటించిన ఓదెల2 భారీ అంచనాలతో వచ్చినప్పటికీ ఆ సినిమా అంచనాలను అందుకోలేకపోయింది.

ఓదెల2 తర్వాత రైడ్2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసి ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న తమన్నా చేతిలో ప్రస్తుతం పలు ప్రాజెక్టులున్నాయి. ఓదెల2 తర్వాత తమన్నా తెలుగులో మరో సినిమాకు సైన్ చేయకపోయినా బాలీవుడ్ లో మాత్రం అమ్మడు పలు సినిమాలకు సైన్ చేసింది. తమన్నా లైనప్, ఆ సినిమాల డైరెక్టర్లు చూస్తుంటే తమన్నా అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఆసక్తి పెరుగుతుంది. బాలీవుడ్ లోని స్టార్ డైరెక్టర్లతో తమన్నా సినిమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్కీ బ్యూటీ రోహిత్ శెట్టి దర్శకత్వంలో ఓ బయోపిక్ లో నటించనుంది. జాన్ అబ్రహం మరియు రోహిత్ శెట్టి కలయికలో వస్తోన్న ఓ బయోపిక్ లో తమన్నా ఫీమేల్ లీడ్ గా కనిపించనుంది.దాంతో పాటూ బాలీవుడ్ హిట్ మూవీ నో ఎంట్రీకి సీక్వెల్ గా వస్తోన్న నో ఎంట్రీ2 లో తమన్నాకు అవకాశం లభించిందని సమాచారం. అనీస్ బాజ్మి దర్శకత్వంలో వరుణ్ ధావన్, అర్జున్ కపూర్, దిల్జీత్ సింగ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటోంది. ఆల్రెడీ డైరెక్టర్ తమన్నాకు నెరేషన్ ఇవ్వగా కథ నచ్చి ఆమె సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. త్వరలోనే షూటింగ్ ను మొదలుపెట్టి, కుదిరితే ఈ ఏడాదే సినిమాను రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది.ఇక అజయ్ దేవగణ్, డైరెక్టర్ జగన్ శక్తితో కలిసి చేస్తున్న రేంజర్ అనే ఫారెస్ట్ అడ్వెంచర్ ఫిల్మ్ లో తమన్నా హీరోయిన్ గా నటిస్తోంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న రేంజర్ సినిమాలో సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. గతంలో అజయ్ దేవగణ్– తమన్నా కాంబినేషన్ లో హిమ్మత్ వాలా రాగా ఆ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వారిద్దరి కలయికలో సినిమా వస్తోంది. ఇవి కాకుండా అరుణబ్ కుమార్, దీపక్ కుమార్ మిశ్రా దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా వివాన్ అనే సినిమాలో కూడా తమన్నా నటిస్తోంది. ఇవి చేస్తూనే టాలీవుడ్, కోలీవుడ్ లో మరిన్ని సినిమాలను లైన్ లో పెట్టడానికి తమన్నా కథలు వింటూ చాలా బిజీగా ఉంటోంది.